తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, అక్టోబర్ 15, 2025 | సంపుటి-1 సంచిక-303 పేజీలు- 12

The Largest Readers Local Digital Daily



## రూ. 32 కోట్ల బోనస్ ఏదీ?

- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- కొల్చారం మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

2

## వారానికి మూడు సదరం క్యాంపులు

- ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు
- సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

4



## సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా

- ఆన్‌లైన్ ఫ్రెండ్ యాప్ ద్వారా పరిచయాలు
- బాధితుని నుండి భారీగా డబ్బులు వసూలు
- ఫేక్ డీపీ (నకిలీ ప్రొఫైల్) ద్వారా సైబర్ మోసాలు
- నిందితున్ని అదుపులోకి తీసుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు
- రూ 3,63,000, ఒక సెల్ ఫోన్ స్వాధీనం
- జుడీషియల్ రిమాండ్ కు తరలింపు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2






# పాత నేరస్తుడే హంతకుడు!

### ఓ మహిళ హత్య కేసులో జీవిత ఖైదీగా తీర్పు

**శిక్ష పడుతుందనే గిరిజన మహిళపై అత్యాచారం, హత్య**

**హత్య కేసును చేధించిన పోలీసులు : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

గిరిజన మహిళ ను చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు పాత నేరస్తుడేనని, రెండు రోజుల్లో జీవిత ఖైదీ శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతో మహిళలను హత్యలు చేశాడని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. హత్య చేసిన పాత నేరస్తుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెదక్ జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర నాయక్ ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం అంబోజి గూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో జిల్లాలోనే ఫకీర నాయక్ పై ఏడు కేసుల వరకు ఉన్నాయి. ఎలాగు శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతో కూలీ కోసం అని పిలిచి పైశాచికంగా వ్యవహరించాడు. అత్యాచారం చేసి.. అనంతరం రాయితో కొట్టి పరారయ్యాడు.. ఇదిలా ఉంటే మరో మహిళ హత్య కేసులో జిల్లా జడ్జి నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు.

-మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్

3

## పారదర్శకంగా డీసీసీ అధ్యక్ష నియామకం

5

- కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత
- ఎవరైనా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు
- కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది
- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- ఖేడ్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసిసి అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్, టిపిసిసి అబ్జర్వర్ జూకల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు



## అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు!

- ధాన్యం సేకరణ సజావుగా సాగాలి
- త్వరగా ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేయాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



3

# రూ. 32 కోట్ల బోనస్ ఏది?

- పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- కౌల్చారం మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కౌల్చారం, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కౌల్చారం మండల పరిధిలోని కొంగోడు అంసాన్పల్లి సీతారాం తండా కౌల్చారం సహకార సంఘం వరిగుంతం తదితర గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మంగళవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కౌల్చారం మండలానికి సంబంధించి పెండింగ్ బోనస్ బకాయి 32 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎప్పటికప్పుడు గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సమస్య లేకుండా రైతులకు మేలు చేకూరేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు మిషిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సింగూరు నుండి పెద్ద ఎత్తున నీరు వరదరావడంతో రైతులు తీవ్ర ఇబ్బంది గురయ్యారని అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్లు టిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ నరేందర్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి రవితేజ రెడ్డి చిట్యాల యాదయ్య కొమ్ముల యాదగౌడ్ నాగూరి మనోహర్ వడ్ల ప్రభాకర్ రాజా గౌడ్ సోమ నర్సింలు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ నాగేశ్వరరావు సత్యనారాయణ బిట్ల నర్సింలు మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య లంబాడి శ్రీనివాస్ పాండ్ర వెంకటేశం దుర్గా ప్రసాద్ గౌడ్ ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా సిద్ధి రాములు సహకార సంఘం సీఈవోలు సిబ్బంది హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## యూసుఫ్‌పేట్ శివారులో జూదం

- టాస్క్ ఫోర్స్ పోలిసుల దాడి
- 12 మంది అరెస్టు
- జిల్లా ఎస్పీ డీ.వీ.శ్రీనివాస రావు

**మెదక్ రూరల్, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** విశ్వసనీయ సమాచారామ్ మేరకు పాపన్నపేట్ మండల పరిధిలోని యూసుఫ్‌పేట్ గ్రామ శివారులో పౌల్ట్రీ ఫారమ్ సమీప ప్రాంతంలో బొమ్మా బొరుసు (జూదం) ఆడుతున్న వ్యక్తులపై మంగళవారం ఉదయం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించేసినట్లు మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదాడిలో మొత్తం 12 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని,వారివద్ద నుండి రూ. 14,049/-నగదు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు..స్వాధీనం చేసిన వస్తువులు అరెస్టయిన 12 మంది జూదగాళ్లను పాపన్నపేట పోలీస్ స్టేషన్‌కు అప్పగించగా, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట,బెట్టింగ్ వంటి కార్యకలాపాల మూలంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయాని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని,కష్ట పడనిదే ఏది ఊరికే రాదన్నారు,ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలనీ కోరారు.




## సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా

- సంగారెడ్డి జిల్లా పోలీసుల పటిష్ట చర్యలు
- ఆన్‌లైన్ ఫ్రెండ్ యాప్ ద్వారా పరిచయాలు
- బాధితుని నుండి భారీగా డబ్బులు వసూలు
- ఫేక్ డీపీ (నకిలీ ప్రొఫైల్) ద్వారా సైబర్ మోసాలు
- నిందితున్ని అదుపులోకి తీసుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు
- రూ 3,63,000, ఒక సెల్ ఫోన్ స్వాధీనం
- జుడీషియల్ రిమాండ్ కు తరలింపు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్, హత్నూర పోలీస్, డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ సంయుక్త ఆపరేషన్ లో కీలక నిందితుడి అరెస్ట్,వివరాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వెల్లడించారు. వివరాలలోనికి వెళితే బాధితుడు హత్నూర మండలానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి. ఆగస్టు 1వ తేదీన సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు ప్రకారం హత్నూర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం విచారణ చేపట్టిన సెంట్రల్ క్రైమ్ పోలీసులకు తెలిసినది ఏమనగా.. ఈ సంవత్సరం జనవరి నుండి ఏప్రిల్ మద్యకాలంలో డక్ చాట్ క్లబ్ యాప్ అనే మొబైల్ అప్లికేషన్ ద్వారా అమ్మాయిగా నకిలీ ప్రొఫైల్ తో పరిచయమైన సైబర్ నేరగాడు ప్రేమ పేరుతో మోసం చేస్తూ, బెదిరింపులకు గురిచేస్తూ బాధితుని వద్ద నుండి రూ. 10,33,000 (పది లక్షల ముప్పై మూడు వేల రూపాయలు) యుపిఐ ద్వారా బదిలీ చేయించాడు. విచారణ ప్రారంభించిన సిసిఎస్ బృందం టెక్నికల్ సాక్ష్యాల ఆధారంగా నిందితుడు సీలం సంజయ్ కుమార్ ను అరెస్ట్ చేయగా, ఇతనికి సహకరించిన మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి-ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో స్నేహాలకు దూరంగా ఉండాలని, ధన లావాదేవీలు చేయడం, లేదా నమ్మకం ఉంచడం వంటి చర్యలు మోసాలకు దారి తీయవచ్చని గ్రహించాలని అన్నారు. ఎవరైన ఆన్‌లైన్ మోసం, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేసిగాని, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో గాని ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన ఎన్. వేణుగోపాల్ రెడ్డి (డీఎస్పీ - డి4సి సంగారెడ్డి), వి.శివకుమార్ (సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్), మొహమ్మద్ నయీం ఉద్దీన్ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్, జిన్నారం), పి. రాము నాయుడు (సిసిఎస్ ఇన్‌స్పెక్టర్), కె.శ్రీకాంత్ (ఎస్ఐపి, సిసిఎస్ సంగారెడ్డి), సిసిఎస్, డి4సి, హత్నూర పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ ప్రశంసించారు.






# పాత నేరస్తుడే హంతకుడు!

- ఓ మహిళ హత్య కేసులో జీవిత ఖైదీగా తీర్పు
- శిక్ష పడుతుందనే గిరిజన మహిళపై అత్యాచారం, హత్య
- హత్య కేసును ఛేదించిన పోలీసులు
- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ ప్రతినిధి, సిరి న్యూస్:** గిరిజన మహిళ ను చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు పాత నేరస్తుడేనని, రెండు రోజుల్లో జీవిత ఖైదీ శిక్ష పడుతుందన్న ఉద్దేశ్యంతో మహిళలను హత్యలు చేశాడని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. హత్య చేసిన పాత నేరస్తుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెదక్ జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర నాయక్ ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం అంబోజి గూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో జిల్లాలోనే ఫకీర నాయక్ పై ఏడు కేసుల వరకు ఉన్నాయి. మెదక్ పట్టణంలో ఇదే తరహాలో అత్యాచారం చేసి హత్య చేశాడు. అలాగే మరో మహిళను కల్లు దుకాణంలో అత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. నిదితుడి పై ఇదే తీరుగా కేసులు ఏడు వరకు ఉన్నాయి. మహిళా హత్య కేసు కోర్టులో తుది తీర్పుకు వచ్చింది. ఎలాగు శిక్ష పడు తుందన్న ఉద్దేశ్యంతో కూలీ కోసం మెదక్ పట్టణంలో అడ్డా పైకి వచ్చిన మహిళ ను పని కోసం అని చెప్పి బస్సులో ఏడుపాయల కామన్ వద్ద ఉన్న నిర్మానుష్య ప్రాణానికి తీసుకు వెళ్లాడు. అక్కడ సదరు మహిళను కోరిక తీర్చాలని కోరడంతో అందుకు ఒప్పుకోవ డంతో నిందితుడు పైశాచికంగా వ్యవహరించాడు. ఆమె ఒంటిపై ఉన్న బట్టలు తీసి వేసి చెట్టుకు కట్టేసి అత్యాచారం చేశాడు. రోజంతా ఆమె పై అత్యాచారం చేసిన నిందితుడు చివరకు అక్కడే ఉన్న రాయితో కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మెదక్ చర్చి వద్ద బట్టలు మార్చుకొని వెళ్లినట్లు చెప్పారు. చెట్టుకు కోన ఊపిరితో ఉన్న మహిళను గుర్తించిన పోలీసులు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందింది. మహిళను దారుణంగా చంపిన వ్యవహారం పై సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ ఇద్దరు డీఎస్పీ లతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరిపారు. ఇక వైన్స్ వద్ద మద్యం తీసుకుం టున్న సీసీ కెమెరాలో గుర్తించి విచారణ జరపగా మహిళలను దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసింది పాత నేరస్తుడు ఫకీర నాయక్ గా గుర్తించారు. అయితే మరో మహిళ హత్య కేసులో జిల్లా జడ్జి నిందితుడికి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. అక్కడికి వచ్చిన నింది తుడిని అదుపులోకి తీసుకుని హత్య స్థలంలో నుంచి తీసుకు వెళ్లిన ముక్కు పుడక, హత్య కు ఉపయోగించిన రాయి, కట్టే, చర్చి వద్ద పార వేసిన బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాడు. ఎలాగు శిక్ష పడు తుందన్న ఉద్దేశ్యంతోనే నిందితుడు ఈ ఘాతుకానికి పాడినట్లు తెలుస్తుంది. ఎలాగు శిక్ష పడుతుంది కాబటి వెళ్ళే ముందు కోరిక తీర్చుకోవాలని అడ్డా కూలిని పొట్టన పెట్టుకున్నట్లు చెబుతున్నారు.త్వరగా హత్య కేసు చేదించిన పోలీసులను అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, మెదక్, తూప్రాన్ డీఎస్పీ లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సి ఐ జార్జ్, అహమ్మద్, ఎస్ఐ అమర్ లు పాల్గొన్నారు



# అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు !

- ధాన్యం సేకరణ సజావుగా సాగాలి
- త్వరగా ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, అక్టోబర్14(సిరిన్యూస్):** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు పెడతామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.మంగళవారం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 498 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామని,అందులో 430 వరి కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే మొదలయ్యాయి అని అన్నారు.ఇప్ప టికే 10 కేంద్రాలకు వరి ధాన్యం రావడం మొదలైంది అన్నారు.దీపావళి తర్వాత మరింతగా వరి ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని,బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని సూచించారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాల న్నారు.ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలలో సమకూర్చమన్నారు. రైతుల నుండి ధాన్యాన్ని త్వరగా సేకరించి త్వరగా రైతులు అకౌంట్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

ధాన్యం సేకరణకు కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ప్రారంభించారు. ధాన్యం సేకరణకు ఏదైనా సమస్యలు,అవసరాలు,సూచనలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 9281103685 ను సంప్రదించవచ్చని తెలిపారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, నిత్యానందం, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.







# వారానికి మూడు సదరం క్యాంపులు

- ప్రతి క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు
- సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** సదరం క్యాంపులు వారానికి మూడు రోజులు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి వారానికి మూడు సార్లు సదరం క్యాంపు ఏర్పాటు చేసి ప్రతిరోజు 100 మందికి సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదుచేసి ధ్రువ పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ కు వచ్చే వికలాంగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వికలాంగుల సదరం క్యాంపులు ఎకో ఫ్రెండ్లీ విధానంలో నిర్వహించాలని తెలిపారు. సదరం క్యాంపులో పాల్గొనడానికి ఇప్పటివరకు 1249 మంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెలలో 14,16,18 21, 23, 25,28,30 తేదీల్లో సదరం క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంకా క్యాంపులు ఏర్పాటుచేసి పెండెన్సు ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులందరికీ సదరం సేవలు అందించేలా క్యాంపులు ఏర్పాటు చేసి, పూర్తిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పిడి డిఆర్డిఓ జ్యోతి, డి డబ్ల్యూ ఓ లలితా కుమారి, డి ఏం అండ్ హెచ్ ఓ నాగనిర్మల, జి జి హెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల
# సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

-బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి.ప్రావీణ్య సంక్షేమ శాఖల అధికారులు ఈ వీ.సీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం, సమస్య పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో సమగ్రమైన విధంగా ఉన్నారని నిర్ధారించుకోవాలని, సమస్యల పరిష్కారంపై పాఠశాల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని, విద్యా సంవత్సరంలో విద్యాబోధనలో ఎలాంటి ఆటంకం రాకుండా ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి

- -సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడ మైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం (స్పోర్ట్స్ గ్రౌండ్) ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో పర్యటించారు. ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ) జి జి హెచ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలిసి కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటుకు కొరకు అవసరమైన స్థలం సర్దుబాటు మార్గాలపై సమీక్షించారు. కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసం, పెంపొందుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్ కోర్టులు, వాలీబాల్ కోర్ట్, త్రోబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోర్ట్ బ్యాడ్మింటన్, వంటి క్రీడలకు అనువైన మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్ రూపకల్పన చేయాలని జిల్లా క్రీడా అధికారి ఖాసీం భెగ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింలు, రవికుమార్, జి జి హెచ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ -2047

- సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్-2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, క్యుఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana.gov.in/telanganarising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియచేసారు.

# పారదర్శకంగా డీసీసీ అధ్యక్ష నియామకం

- కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత
- ఎవరైనా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు
- పార్టీలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చేది కాంగ్రెస్
- కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది
- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- ఖేడ్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎఐసిసి అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్, టిపిసిసి అబ్జర్వర్ జూకల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు




**నారాయణఖేడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షునియామాకం కోసం నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్, టిపిసిసి అబ్జర్వర్ జూకల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ డి సి సి అధ్యక్ష నియామక ప్రక్రియను ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తుందని ఏ పార్టీలో కూడా కార్యకర్తలకు స్వతంత్రం ఉండదని కేవలం అది కాంగ్రెస్ పార్టీకే సొంతమని అందుకోసమే డిసిసి ఎన్నికల సంబంధించి ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా డిసిసి అధ్యక్ష పదవికి పోటీ చేసే వాళ్ళు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా నన్ను. ఎంపీగా సురేష్ కుమార్ శేట్కర్ ను గెలిపించి ఒకరిని అసెంబ్లీకి ఒకరిని పార్లమెంటుకు పంపారని అప్పుడు మా ఎన్నికల్లో ఎవరైతే కార్యకర్తలు కష్టపడి పని చేశారో వారిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన హోదా కల్పించి గెలిపించుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నగేష్ కుమార్ శేట్కర్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మండలాలకు సంబంధించిన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మున్సిపల్ పట్టణ ముఖ్య కార్యకర్తలు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








# మంబాపూర్‌లో పోచమ్మ తల్లి బోనాల పండుగ

- ముఖ్యఅతిథిగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్ , అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై అమ్మవారి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తాయని బోనాల పండుగలు మన సాంప్రదాయ సంస్కృతికి ప్రతీకలని తెలిపారు గ్రామ యువకులు మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాది మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దయానంద్, సదానంద రెడ్డి, చాకలి ప్రకాష్, దయానంద్ సత్యనారాయణ, లక్ష్మణ్, రాజు, యాదగిరి,ప్రకాష్ యువకులు, సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు భారీగా పాల్గొన్నారు.



# షాప్ కి వెళ్లి యువతి అదృశ్యం

- అమ్మాయి మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

**పటాన్ చెరు, అక్టోబర్ 14,(సిరి న్యూస్):** పటాన్ చెరు శ్రీనగర్ కాలనీ లో ఉంటున్న మధు కుమారి (21) అనే అమ్మాయి రోజూ లాగే షాప్ కి వెళ్లి తిరిగి రాలేదనీ స్థానిక ఎస్ ఐ హిమ బిందు తెలిపారు. ఈ మేరకు ఆమె పెద్ద అక్క ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. శ్రీరామ్ నగర్ కాలనీ లో ఉండే మధు కుమారి మదీనా గూడ లోని మాంగల్య షాపింగ్ మాల్ లో పని చేస్తుందన్నారు. రోజు లాగే నిన్న ఉదయం డ్యూటీ కి వెళ్లి రాత్రి ఇంటికి తిరిగి రాలేదన్నారు. నిన్న రాత్రి నుంచి ఈ రోజు సాయంత్రం వరకు అన్నీ చోట్లా వెతికి వెతికి చివరికి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశారని ఎస్ ఐ తెలిపారు. ఆమె డార్క్ గ్రీన్ టాప్, నల్ల రంగు చుడిదార్ వేసుకోని వెళ్ళడం జరిగిందన్నారు. ఆమె మాంగల్య షాపింగ్ మాల్ లో గత తొమ్మిది నెలలుగా పని చేస్తుందన్నారు. ఈ మేరకు ఆమె అక్క షోని కుమారి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ హిమ బిందు చెప్పారు.



# బాల్యవివాహాలు వద్దు.. చక్కని చదువులు ముద్దు



- టేక్మాల్ లో పోషణ మాసం కార్యక్రమం
- బాలబాలికల పౌష్టికాహారంపై అవగాహన
- ఐసీడీఎస్ అల్లాదుర్గం ప్రాజెక్టు సీడీపీవో పద్మాలత
- సీడీపీవో పద్మాలత చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న కుమ్మరి విజయలక్ష్మి

**టేక్మాల్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** చిన్నతనంలోనే అమ్మాయిలకు వివాహాలు చేసి వారి జీవితాలను నాశనం చేయకుండా, చక్కని చదువులతో వారిని ముందుకు నడిపించాలని ఐసిడిఎస్ అల్లాదుర్గం ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మాలత సూచించారు. మంగళవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో గాంధీభవన్ లో సూపర్వైజర్లు కృష్ణవేణి, శ్రీశైలమ్మ, ఆధ్వర్యంలో బాలబాలికలకు పౌషికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ అంగన్వాడీ ఆహ్వాన కార్యక్రమం, అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానికంగా దొరికే వస్తువులతో వివిధ పోషకాహార పదార్థాలను తయారు చేసి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిస్ ప్రాజెక్ట్ సి డిపిఓ పద్మాలత మాట్లాడుతూ మహిళలు, బాలికలు, చిన్నారులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. గర్భిణీలకు ఆహార పదార్థాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా పోషకాహార పదార్థాల ఎగ్జిబిషన్ లో వివిధ రకాల పౌష్టికాహారంపై పోటీలు నిర్వహించగా ఆ పోటీల్లో ఎల్లాస్ పూర్ అంగన్వాడి టీచర్ పోషణ్ పక్వాడ్ టేక్మాల్ మండల ఉత్తమ అంగన్వాడి టీచర్ గా కుమ్మరి విజయలక్ష్మి ఎంపికయ్యారు. అల్లాదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మా లత, అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్లు కృష్ణవేణి శ్రీశైలమ్మ, చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న విజయలక్ష్మి.



ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.కె హర్షిత, ఇన్చార్జి మండల విద్యాధికారి సుజాత, అంగన్వాడి ప్రాజెక్టు సూపర్వైజర్లు నాగమణి కృష్ణవేణి, శ్రీశైలమ్మ, పుష్ప, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ పల్లికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి



**మెదక్ అక్టోబర్ 14 (సిరిన్యూస్) :** మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాజు పల్లి గ్రామంలో 450 మంది ఎస్సీ జనాభా ఉన్నప్పటికీ స్వాతంత్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఎస్సీ రిజర్వేషన్ రాలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామానికి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సొసైటీ డైరెక్టర్ అంతిగాని విజయ్ పద్మయ్య, ప్రశాంత్ ,రమేష్, దశరథ్, నర్సింలు, మహేందర్, సురేష్, బాలయ్య, సామెల్ తదితరులు ఉన్నారు

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వెల్దుర్తి అక్టోబర్ 14,(సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం బండ పోసానిపల్లి,శెట్టుపల్లి, గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ బాల లక్ష్మి, సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీల ద్వారా సెంటర్లనుప్రారంభిస్తున్నట్లుతెలిపారు.ధాన్యంలోతేమశాతం 17 కు మించకుండా ఉండాలని,బాగా ఎండబెట్టి,మట్టి పెళ్ళలు లేకుండా చూడాలని, తూకం వేసి ఆన్లైన్లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సాధారణ రకం 2369 రూపాయలు, సన్న రకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్, బాల లక్ష్మి, సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, సెంటర్ నిర్వాహకులు, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక డబ్బులు తీసుకుంటే చర్యలు

- చేగుంట తహసీల్దార్ శివ ప్రసాద్



**చేగుంట అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** మీసేవ సెంటర్లో దరఖాస్తుదారుడి దగ్గర అధిక డబ్బులు వసూలు చేస్తే చట్టమైన చర్యలు తీసుకుంటామని చేగుంట తాసిల్దార్ శివప్రసాద్ అన్నారు. మండలములోని ఉన్న అన్ని మీసేవ ఇంటర్నెట్ సెంటర్,వారితో తహశీలార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసా రు, ఈ సందర్భంగా తాసిల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ , మీసేవ, ఇంటర్నెట్ ద్వారా, భూ భారతి, కళ్యాణ లక్ష్మీ, ఇతర మీసేవ దృవపత్రముల విషయములో దరఖాస్తూకు చెల్లించాల్సిన డబ్బులకంటే, ఎక్కువ డబ్బులు వసులు చేయకూడదు. మీసేవ దృవపత్రముల విషయములో దరఖాస్తూ చేసిన రెండు రోజులలో సంబందిత దరఖాస్తులు కార్యాలయములో ఇవ్వాలని. భూ భారతి స్లాట్ బుకింగ్, భూముల విషయములలో ఎవరు దలారులను, మధ్యవర్తిత్వంతో పనులు చెయ్యరాదుఅని. ఎవరైనా వీటికి విరుద్ధంగా చేసినచో, వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకొని, మీ యొక్క మీసేవ, ఇంటర్నెట్ సెంటర్ల పై చర్యలకై పై అధికారులకు నివేదిక పంపుతామని హెచ్చరించరు.



చిలిపి చెడు మండల పరిధిలోని మెదక్ టు జోగిపేట్ రహదారి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. గత కొన్ని నేలలుగా ఏర్పడిన గుంతలు వర్షాకాలంలో నీటిలో నిండిపోవడంతో మరింత లోతుగా మారి వాహనాలకు ప్రాణాపాయం కలిగిస్తున్నాయి రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు దారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురైన సంఘటన పెరుగుతున్నాయి చిట్కుల్ గ్రామ సమీపంలో చిట్కుల మూలమలుపు రహదారి పూర్తిగా ధ్వంసం అయింది రోడ్డు మధ్యలో గుంతలైన గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చిట్కుల్ కు సంబంధించిన తండా ప్రజలు గుంతలు ఉండడం వల్ల వాహనాలు సంభవిస్తున్నాయి. చిటుకుల ప్రాంతంలో ప్రమాదకర పరిస్థితులు ఇలా ఉన్నాయి రాత్రిళ్ళు కనబడని గుంతలు వాహనదారులు ప్రాణాలకు ముప్పు వర్షాకాలం కారణంగా గుంతల్లో నీరు పెంచుకోవడంతో అవి స్పష్టంగా కనిపించడం లేదు దీంతో ద్విచక్ర వాహనాలు దారులు తెలుపుతప్పి గాయపడుతున్న సంఘటన చోటు చేసుకున్నాయి రోజు ఈ రోడ్డు మీద ప్రయాణం భయంగా ఉంది చిన్న గుంతలే ఇప్పుడు పెద్ద ప్రమాదంగా మారాయి అవి స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టగలరని చిట్కుల్ గ్రామస్తులు అలాగే తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చిలిపి చెడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :**

## ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**చేగుంట అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా, చేగుంట పరిధిలోని మోడల్ హాస్టల్లో, వడియారం హాస్టల్లో ఏఎన్ఎం పోస్టులు ఖాళీ ఉన్నందున అర్హత, ఆసక్తి ఉన్నవారు, సంబంధించిన విద్యా అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని హాస్టల్ ఇంచార్జ్ శ్రీవాని తెలిపారు. దరఖాస్తులకు చివరి తేదీ 20-10-2025 అని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 7660931789, 6300981605..

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

- పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకటయ్య



**మెదక్ అక్టోబర్,14 (సిరిన్యూస్) :** మూడు నెలల పైబడిన గోజాతి, గేదజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం ద్వారా పశువుల సురక్షితంగా ఉంటాయని రైతులు తప్పకుండా టీకాలు వేయించాలని,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య మంగళవారం పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 152524 పశువులు ఉండగా అందులో 48,909 ఆవు జాతి గేదెలు ఉండగా,103615 గేదె జాతి పశువులు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది 46 బృందాలుగా ఏర్పడి వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఈ నెల 15 తేదీ నుండి వచ్చే వచ్చేనెల 14 తారీకు వరకు మెదక్ జిల్లాలో అన్ని గ్రామాల్లో జరిగే పశువులకు వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో గోజాతి, గేదె జాతి పశువులు కలిగిన రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# వరిపంటలను ఆశిస్తున్న దోమపోటు

- నివారణ చర్యలు తెలిపిన మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్

**నార్సింగి, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** శేరిపల్లి వ్యవసాయ క్లస్టర్ గ్రామమైన శంఖాపూర్ లో మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య వరి పొలాలలో మంగళవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అనంతరం పర్యటన లో జరిగిన పరిశీలన గురించి మీడియా తో మాట్లాడుతూ మండల రైతులకు పలు సూచనలు చేశారు. భారత్ కుమార్ మాట్లాడుతూ శంఖాపూర్ లో క్షేత్ర స్థాయి పర్యటన చేశామని, వరి పంట ను దోమ పోటు ఆశించినట్లు పరిశీలించామని తెలిపారు. దోమపోటు ఉధృతి ఎక్కువగ సన్న రకాలైన జై శ్రీరామ్, బీపీటీ 5204, సాంబ మసూరీ, సోనా మసూరీ లో ఉంటుందని అన్నారు. కాలి బాటలు తీయక పోవడం, పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉండటం వలన దోమపోటు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. వరి పంటలో ప్రధానంగా గోధుమ రంగు దోమ (బి.పీ.హెచ్), తెల్ల వీపు దోమ (డబ్ల్యూ.బీ.పీ.హెచ్ ) ఆశిస్తాయని, పిల్ల, పెద్ద దోమలు గుంపులు గా దుబ్బల మొదళ్ళ నుండి రసం పీలుస్తాయిని, దాని వల్ల ఆకులు లేత పసుపు రంగులోకి మారుతాయని అన్నారు. పర్యవసానంగా పంట క్రమేపి సుడులు సుడులు గా వలయాకారంలో ఎండి పోతుందని, ఒకవేళ తీవ్రత ఎక్కువైతే పొలం ఎండిపోయి తాలు గింజలు ఏర్పడి నూర్చి నప్పుడు బియ్యం నూకలు అవుతాయని తెలిపారు. దోమ పోటు నివారణ చర్యలను గూర్చి తెలుపుతూ ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు డైనోటెప్యురాన్ 20 ఎస్జీ-0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్ - 1.6 మి.లీ లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యూజీ-0.60 గ్రా. లేదా ట్రైఫ్లూమెజోపైరిమ్-0.485 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్ 40% + ఎతిప్రోల్ 40% డబ్ల్యూ.జీ -0.25 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు దోమపోటు తట్టుకునే రకాలైన కే.పీ.ఎస్ 2874, ఆర్.ఎన్.ఆర్ 29325, జే.జీ.ఎల్ 24423, ఆర్.ఎన్.ఆర్ 11718, ఆర్.ఎన్.ఆర్ 28361 వంటి రకాలను సాగు చేసుకోవాలని అన్నారు. వరి పంటలో ప్రతి 2 మీ. లకు 30 సె.మీ కాలి బాటలు తీసుకోవాలని, దోమ పోటు గమనించిన వెంటనే పొలంలో నీటిని తీసి పొలాన్ని ఆరబెట్టు కోవాలని అన్నారు. మందులు పిచికారీ చేసేటప్పుడు పొలంలో నీటిని తగ్గించాలని, పాయలు తీసి, మందు మొక్కల మొదళ్ల పై పడేలా చూడాలని వివరించారు. రైతులకు వ్యవసాయం లో ఎలాంటి సలహాలు సూచనలు కావాలన్నా రైతు వేదిక లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. పర్యటనలో మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ తో పాటు, వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు సిద్ది రాములు, మల్లేశ్ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

- ఆర్థిక సహాయం అందజేత
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా



**శివంపేట్ అక్టోబర్ 14 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని బిఖ్య తాండ గ్రామపంచాయతీ పరిధిలోని సిత్య తాండాకు చెందిన మునావత్ రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా రాములు కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల సహాయార్థం తన సొంత నిధుల నుండి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఇదే తండాకు చెందిన ధనావత్ దన్సింగ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ధన్సింగ్ కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధుల నుండి అంత్యక్రియల సహాయార్థం 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చిన్న గొట్టి ముక్కుల గ్రామపంచాయతీకి చెందిన మన్నే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి అంత్యక్రియల సహాయార్థం 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఖ్యాతాండ, సిత్యాతాండ, మరియు చిన్న గొట్టిముక్కుల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# జేసీబీ డ్రైవర్ అదృశ్యం



**చేగుంట అక్టోబర్ 14,సిరి న్యూస్) :** జెసిబి డ్రైవర్ అదృష్టమైన ఘటన చేగుంట మండలంలోని పొలం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది, గ్రామానికి చెందిన ఎరుకల ప్రవీణ్( 30 ) 13న రాత్రి ఏడు గంటలకు తన ఇంటి నుండి బయటకు వెళ్లి వస్తానని, ఇంటో చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు చుట్టుపక్కల ఎంత వెతికిన ఆచూకీ దొరకలేదు, భార్య ఎరుకల కావేరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు, అతని ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు, బ్లాక్ కలర్ టీ షర్టు,నీలం రంగు జీన్స్ పాయింటు ధరించాడు అని అతని కుటుంబ సభ్యులు తెలిపారు.

# జరగి సమస్యను పట్టించుకోరు

- ట్యాంకు నిండగానే రహదారిపైకి నీరు
- బురద మయంగా మారిన రోడ్డు
- శాశ్వత చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్



**శివ్వంపేట, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :**మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న మంచినీటి ట్యాంకు నుండి నీరు రోడ్డుపైకి చేరి వృథా అవుతోంది. ట్యాంకు నిండనే నీరు బయటకు పొంగిపడి, ఆ ప్రాంతం బురదమయంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృధా అవుతున్న నీటిని కోనేరులోకి లేదా డ్రైనేజీలోకి మళ్లించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మెదక్ రూరల్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా హవేలి ఘన్పూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో చింతల రాజయ్య మరణించిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పిఏసిఎస్ ఛైర్మెన్ జవ్వాజి బ్రహ్మం, మాజీ సర్పంచ్ పండ్ల బ్రహ్మం,మాజీ ఎంపీటీసీ రాజయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు దప్పు బాబు,నాయకులు దాసరి సిద్దిరాములు,జవ్వాజి సిద్దిరాములు,జవ్వాజి శ్రీధర్,సంకీ జీవ రత్నం,సంకీ జానయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి, సంక్షేమం

- ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాలి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పౌర సేవ కేంద్రం ప్రారంభం
- నూతన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి

**పటాన్ చెరు అక్టోబర్ 14 (సిరి న్యూస్)** పటాన్ చెరు నియోజకవర్గంలో నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీలను అప్ గ్రేడ్ చేస్తూ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటి ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర సేవా కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీదేవి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... రాబోయే తరాలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధితో కూడిన పట్టణాలను అందించాలన్న లక్ష్యంతోనే గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పెద్ద ఎత్తున నిధులతో పాటు సమీకృత అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. పౌర సేవ కేంద్రాల ద్వారా ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం అందించేందుకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నూతన మున్సిపాలిటీలకు సైతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ పటాన్ చెరు నియోజక వర్గంలో పరిపాలన సౌలభ్యం, సమీకృత అభివృద్ధి కోసం నూతనంగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పదిహేను కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల కంటే మెరుగైన పరిపాలన అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 విజన్ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసాకు అకౌంటబిలిటీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పౌర సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఫల్గుణ కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పై చిల్లర ప్రచారాలు ఆపండి



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతా ప్రభాకర్ పై కొన్ని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మండల, పట్టణ అధ్యక్షులు మీడియా తో మాట్లాడారు. మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మ్యాకం విఠల్, కొత్తపల్లి చక్రపాణి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పై కొన్ని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు కథనాలు ప్రచురించడం మానుకుంటే మంచిదన్నారు. వాస్తవాలు తెలుసుకొని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. చింత ప్రభాకర్ అనునిత్యం ప్రజల మధ్య ఉండే మనిషి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే లేకున్న నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా పూర్తి స్థాయిలో కృషి చేశారు. ఆ విషయం నియోజకవర్గ ప్రజలకు సైతం తెలుసు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తి చింత ప్రభాకర్ అని అన్నారు. అలాంటి వ్యక్తి పై తప్పుడు ప్రచారాలు మానుకుంటే మంచిదని, హద్దు మీరి ప్రవర్తించకండి. ఇలాంటి తప్పుడు కథనాలపై చట్టరీత్యా చర్యలకు మేం సిద్ధంగా ఉన్నాం, విషయం పై రాష్ట్ర డీజీపీని కలుస్తామన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోంమని, కార్యకర్తలు, అభిమానుల ఆగ్రహానికి గురికావద్దు, వారి మనోభావాలు దెబ్బతీసే వ్యవహారాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. పేడ్ ఆర్టికల్ అపి ప్రజా సమస్యపై దృష్టి పెట్టండి అని ప్రజలకు దగ్గరగా ప్రచారాలకు దూరంగా ఉండే వ్యక్తి చింత ప్రభాకర్ అని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు తెలుసు ఎవ్వరు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారో, ఏదో యూట్యూబ్ ఛానల్ కాసులకు కక్కుర్తి పడి, మచ్చలేని మనిషి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్, సలువుద్దీన్, అజయ్, పరుశరామ్ తదితరులు ఉన్నారు.

# భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పడండి

- బీహెచ్ఈఎల్ ప్రతినిధులను కలిసిన ఆలయ పాలకమండలి కమిటీ



**అమీన్ పూర్, అక్టోబర్ 14, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయ అభివృద్ధి కొరకు బీహెచ్ఈఎల్ కంపెనీకి చెందిన ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగ పాలకమండలి సభ్యులతో కలిసి ఆలయ సమస్యలను వివరించిన చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, సమస్యలపై సానకూలంగా స్పందించిన బీహెచ్ఈఎల్ ఉన్నతాధికారులు త్వరలోనే భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీహెచ్ఈఎల్ ప్రతినిధులు బారనిధర రాజా, పి వీ అరుణ్ కుమార్, సుమిత్ హజ్ర, మాధవరావు, రమేష్, నంద కిషోర్ యాదవ్, పంతులు విశ్వనాథం, సతీష్ పూరేళ్ల, మరియు ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాదశర్మ, సహాయకులు మల్లికార్జున్ రెడ్డి, ధర్మకర్తలు, దండు నిర్మల, రమేష్ యాదవ్, లక్ష్మీకాంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి



- బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్

**మెదక్ ప్రతినిధి (సిరి న్యూస్) :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం మెదక్ జిల్లా బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ను కలిసి బీజేపీ శ్రేణులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాన కాలం సీజన్ లో ఒక కోటి 48 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా అంచనా వేసిందని అన్నారు. కోతలు మొదలు అవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా, ధాన్యం సేకరణలో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా ముందుగానే ఐకెపి సెంటర్లు, సొసైటీలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా కోసం లారీల సౌకర్యం ఉండేలా చూడాలని, ధాన్యం బస్తాలు, సుతిలీలు, లేబర్ ని ముందస్తుగానే ఏర్పాటు చేయాలన్నారు. రైతులు కల్లాలలోకి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసే విధంగా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధన కు మించి తూకం వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధ్యానం డబ్బులను రైతుల ఖాతాల్లో తొందరగా వేసే విధంగా చూడాలని అన్నారు. సన్నాలకు సంబంధించి గతంలో రైతుల అకౌంట్లో వేయని బోనస్ డబ్బులు వెంటనే వేసి, సన్న వడ్లకు బోనస్ లు వేయడంలో జాప్యం చేయకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంటలకు వెంటనే నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, శ్రీనివాస్, మండల అధ్యక్షురాలు బెండ వీణ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మహిళలపై అత్యాచారాలు రాష్ట్ర సర్కారుకు పట్టదా..!

- గిరిజన మహిళను అతి కిరాతకంగా హత్య చేస్తే చోద్యం చూస్తున్న మహిళా మంత్రులు
- నిందితులకు ఉరిశిక్ష పడే విధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలి
- మృతురాలి కుటుంబానికి 20 లక్షలు ఎక్స్ గ్రేషియాతో పాటు సొంతి ఇల్లు కట్టించాలి
- తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు మారేపల్లి మాధవి





**మెదక్ అక్టోబర్ 14 (సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, మహిళలపై ఎన్నో దారుణాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు మారేపల్లి మాధవి, జాగృతి జిల్లా నాయకులు వీరప్ప గారి రమేష్ గౌడ్, రాజేశ్వరి, మండిపడ్డారు. గత ఐదు రోజుల క్రితం కొల్చారం మండలం ఏడుపాయల శివారులో జరిగిన గిరిజన మహిళ కమలను అతి కిరాతకంగా హత్య చేస్తే మహిళా మంత్రులు కొండ సురేఖ, సీతక్క ఏం చేస్తున్నారని హెచ్చరించారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు మంగళవారం మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్,సిఐ జార్జ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మెదక్ మండలం సంగాయి గూడ తండాకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కవితక్క దృష్టికి తీసుకెళ్లి జాగృతి పక్షాన వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.మృతురాలు కమల నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ కాగా రోజు కూలి చేస్తే కుటుంబం గడిచే పరిస్థితుల్లో ఉందని కమల కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకొని 20 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు వారికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హత్య చేసిన నిందితులకు ఉరి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు.పోలీసు వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వారి పదవులు కాపాడుకోవడం కోసం, వారికీ సెక్యూరిటీ గా వాడుకుంటున్నారు తప్ప ప్రజల రక్షణను గాలికి వదిలేశారన్నారు. ఆమె వెంట తెలంగాణ జాగృతి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సామర్లవారీగా బోధన చేపట్టాలి

- విద్యాశాఖ అధికారి వై. వెంకటేశ్వర్లు
- పటాన్చెరు పట్టణంలో పాఠశాల తనిఖీ



**పటాన్ చెరు అక్టోబర్ 14 (సిరి న్యూస్):** తరగతి గదిలో ఉపాధ్యాయులు, పాఠ్యాంశాలను సామర్థ్యాల వారీగా బోధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వై వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన పట్టణం లోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయురాలు విక్టోరియా చెబుతున్న వివిధ అంశాలను స్వయంగా దగ్గరుండి పరిశీలన చేశారు. పాఠ్యాంశం బోధన చేసేటప్పుడు టీచింగ్, లర్నింగ్, మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే పాఠశాలకు అక్షయపాత్ర ద్వారా సరఫరా అవుతున్న మధ్యాహ్న భోజనం కూడా రుచి చూసి సంతృప్తి వ్యక్తపరిచారు. అందరూ ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. పాఠశాల ఆవరణలో ఎఫ్ ఆర్ ఎస్ నమోదు చేసుకొని రెగ్యులర్గా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ లెస్సన్ ప్లాన్ రోజు వారిగా రాసి దానికి అనుగుణంగా విద్యా బోధన చేయాలని చెప్పారు. ఆయన వెంట మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, ఎం ఆర్ సి సిబ్బంది విక్టర్, తదితరులు ఉన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ. రెహమాన్




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** బీసీ రిజర్వేషన్ లను అమలు చెయ్యాలని ప్రజలంతా కోరుతున్న సందర్భంలో బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే ఇవ్వడం తగదని వెంటనే రిజర్వేషన్ లను కల్పించాలని కోరుతూ ఈ నెల 18 నాడు బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ లో సిపిఐ జిల్లా శ్రేణులులందరు పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఐ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎం ఏ.రెహమాన్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లు అమలు చెయ్యాలని ప్రజలు రాష్ట్రాలు కోరుతుంటే బీజేపీ ప్రభుత్వం నిమ్మకనిరేతినట్లు వ్యవహారిస్తుందని అన్నారు,ఇప్పుడు బీజేపీ అసలు స్వరూపం బయటపడుతుందని అన్నారు. అగ్రవర్ణ కులాల వెనుకబడిన వారికీ ఏ రాష్ట్రం కానీ,ప్రజలు కానీ అడగలేదని,ఎక్కడా ధర్నాలు కానీ నిరసనలు జరగలేదని కానీ బీజేపీ ప్రభుత్వం 10 శాతం కూడా లేనివారికీ 10 శాతం రిజర్వేషన్ లు ఇచ్చి పార్లమెంట్ లో అమోదింపచేసుకొని సుప్రీమ్ కోర్టు విధించిన 50 శాతం పరిమితి కూడా మించిపోయిందని,ఇది బీజేపీకి అగ్రవర్ణాలకు ఇచ్చే సహకారమని కానీ బీసీ లు అడిగితే మాత్రం చెయ్యట్లేదని ఇప్పటికైనా బీజేపీ నాటకాలు మానేసి బీసీ బిల్లును పార్లమెంట్ లో అమోదించాలని లేకపోతే బీసీ లు బీజేపీ ని రానున్న ఎన్నికల్లో తిరస్కరిస్తారని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు అమలు అయ్యేంత వరకు సిపిఐ కార్యకర్తలు పోరాటాలకు నాయకత్వం వహించాలని కోరారు.

# ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**అమీన్ పూర్, అక్టోబర్ 14, (సిరిన్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం జరిగిందని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ స్థానిక ప్రజల సమస్యలను ఇప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని నివృత్తం చేసే దిశగా పాటుపడతానని, పెద్ద సమస్యలు ఏమైనా ఉంటే పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేల్స్ మేనేజ్మెంట్ పై వర్క్ షాప్




- సేల్స్ పై నైపుణ్యాలు నేర్చుకోండి
- కెరీర్లో దిశ మార్చుకోండి
- డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్



**పటాన్ చెరు అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** సేల్స్ పై మరిన్ని నైపుణ్యాలు పెంచుకుని వ్యాపార రంగంలో స్థిర పడాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం నాడు బి బి ఏ విద్యార్థులకు సేల్స్ నైపుణ్యాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.బీబీఏ విద్యార్థులకు భవిష్యత్తులో సేల్స్ పై నైపుణ్యాలను నేర్చుకొని కెరీర్ని అందంగా తీర్చిదిద్దుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ బీబీఏ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్ చెరు లో బీబీఏ విద్యార్థులకు సేల్స్ నిర్వహణ నైపుణ్యాలు పై ఒకరోజు అవగాహన కార్యక్రమం కళాశాలలో టీఎస్ కే సీ సెల్స్, గురుకుల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.... మార్కెట్లో అనేక రకాలైన ఉత్పత్తులు, వాటికి సంబంధించిన మార్కెటింగ్ పై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. అలాగే భవిష్యత్తులో రిటైల్ మేనేజ్మెంట్ లో అమ్మకాల పైన అనేక రకాలైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యమదారులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సేల్స్ కోచ్ ద సేల్స్ గురుకుల్ వ్యవస్థాపకుడు భరత్ ఒగిరాల సెమినార్ ను నిర్వహించారు. వారు మాట్లాడుతూ సేల్స్ స్కిల్ పైన అనేక రకాలైన నైపుణ్యాలు, వాటి ప్రాముఖ్యత భవిష్యత్తు అవకాశాలు అనే అంశంపై కులంకషంగా విద్యార్థులతో చర్చించారు. ఆయన మాట్లాడుతూ సేల్స్ అనేది కేవలం ఉద్యోగం కాదన్నారు. జీవన నైపుణ్యమని ఒకసారి సేల్స్ నేర్చుకుంటే జీవితంలో నిరుద్యోగిగా ఉండరన్నారు. విద్యార్థి క్యారెక్టర్ కాన్ఫిడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ గురించి చెప్పుతూ ఇందులో స్పష్టమైన కమ్యూనికేషన్ విధానము శ్రద్ధతో ఇతరుల ఆలోచనలను వినడం కష్టమర్, అవసరాలను గుర్తించడం, అభ్యంతరాలను సమర్ధంగా ఎదుర్కోవడం, చర్చలలో పాల్గొనడం, క్రమశిక్షణతో, క్రమబద్ధతతో పనిచేయడం లాంటి నైపుణ్యాలు విద్యార్థులందరూ కలిగి ఉండే విధానాన్ని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎస్కేసి కోఆర్డినేటర్ డాక్టర్ జె విమల, తో పాటు ఐ కేసి కోఆర్డినేటర్ డాక్టర్ పూనం కుమారి, సీనియర్ అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నోముల యోగిబాబు , డాక్టర్ ఏ వెంకటేశం, జి మల్లిక డాక్టర్ టి సురేష్ కుమార్ డాక్టర్ ఎస్ బేబీ రమణి డాక్టర్ పి సుజాత, డాక్టర్ డాక్టర్ ఆర్ శివ దీప్తి, డాక్టర్ బి కరుణకుమారి, డాక్టర్ ఎం విజయలక్ష్మి, డాక్టర్ షరీఫ్ మియా, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. బి బి .ఏ ఫ్యాకల్టీ ఆర్ అర్చన మరియు 100 మంది బీబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలలో టిజిఐసిసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఉర్సు ఉత్సవాలు రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజు సందర్భంగా జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా నిర్వహిస్తున్నామని అన్నారు. రెండవ రోజు సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. కార్యక్రమంలో అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హాష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నారాయణఖేడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** ఖేడ్ పట్టడానికి చెందిన సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 2008 2009 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారి గత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని రోజంతా సందడిగా ఆటపాటలతో వివిధ కార్యక్రమాలతో గడిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మోహన్ నాయక్ నిజాంపేట్ మాజీ ఎంపిటిసి,(నిజాంపేట్ మండల సాధకుడు) ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్, రజినీకాంత్, పంకజ్, చిరంజీవి, గోవింద్ ఎఆర్ కానిస్టేబుల్, సునీల్, అంజయ్య, సచిన్ గుప్త, హేమలత,చందన,ప్రియాంక పాల్గొన్నారు

# ఖేడ్ ఎమ్మెల్యే కుమారుని ఎంగేజ్మెంట్

- పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నారాయణ ఖేడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి. కుమారుడు అనురాగ్ రెడ్డి. ఎంగేజ్మెంట్ వేడుకలు హైదరాబాద్ లో జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంగేజ్మెంట్ నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపిటిసి పండరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తహేర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్

**సదాశివపేట. అక్టోబర్ 14. (సిరి న్యూస్) :** ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అనంతసాగర్ లో యూనిట్ వన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక క్యాంపులో మంగళవారం చిన్నారులకు పలసపోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి మరియు అంగన్ వాడి కేంద్రాల వద్ద పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం వాలంటీర్లు స్కూలు పరిసర ప్రాంతాల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సెక్రెటరీ ఇందిరా మేడం హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రెండో రోజు విజయవంతం అవడం వల్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బంగాళాభారతి సంతోషం వ్యక్తపరుస్తూ మరిన్ని రోజులు మరిన్ని కార్యక్రమాలు చేసికుంటు ముందుకెళ్లాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జువాలజీ లెక్చరర్, శంకరయ్య కెమిస్ట్రీ లెక్చరర్, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## విజయవంతంగా ముగిసిన కబడ్డీ పోటీలు

- విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, అక్టోబర్ 14, (సిరి న్యూస్):** పటాన్ చెరు పట్టణం లోని మైత్రి మైదానం కేంద్రంగా జరుగుతున్న 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా కబడ్డీ టోర్నమెంట్ ముగింపు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. విజేతలకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లు ఈనెల 16వ తేదీ నుండి పటాన్ చెరు లో నే జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నయు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి మైదానాన్ని రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలను సైతం ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి , ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముక్తార్ జానీ, సీనియర్ ప్లేయర్, మాజీ ప్రెసిడెంట్ ఎల్లయ్య, పీడీ గౌసుద్దీన్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఫలితాలు ఇలా ఉన్నాయి.

అండర్ 17 బాలికలు మొదటి స్థానంలో సంగారెడ్డి జిల్లా, రెండో స్థానంలో మెదక్ జిల్లా

అండర్ 17 బాలురు మొదటి స్థానంలో సిద్దిపేట జిల్లా రెండో స్థానంలో సంగారెడ్డి జిల్లా

అండర్ 14 బాలికలు మొదటి స్థానంలో సిద్దిపేట జిల్లా, రెండో స్థానంలో సంగారెడ్డి జిల్లా

అండర్ 14 బాలురు మొదటి స్థానంలో సంగారెడ్డి జిల్లా, రెండో స్థానంలో మెదక్ జిల్లా




## రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు

- ఆపద్బాంధవుడు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు
- సమస్యలు చెప్పిన పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ రవీందర్
- ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్





**అందోల్ అక్టోబర్14 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 15వ వార్డు సంబంధించిన మూల మలుపులో ఉన్న రోడ్డు ఇరువైపులా దట్టమైన ముళ్లపదులు వచ్చే పోయే ప్రజలకు అవుతుందని కు ఆత్మ కమిటీ జేసిన మున్సిపల్ పట్టించుకోని ఎడల తన పిలిపించి పిచ్చి మొక్కలు తిరుగుతూ భయం బ్రాంతులకు ఇరుకుగా ఇబ్బంది మున్సిపల్ కమిషనర్ డైరెక్టర్ ఖలేద్ తెలియ కమిషనర్ ఏ రవీందర్ సొంత డబ్బులతో జెసిబి ని తొలగించారు. చీకట్లో చిన్న పిల్లలు వృద్ధులు నడిచే రోడ్డుపైన పాములు వాస్తు పోవడం చాలా మంది భయపడుతున్నారని తెలిసి రోడ్ ఇరువైపులా పిచ్చి మొక్కలు తీసేపించారు. 15వ వార్డ్ ప్రజలు యువకులు, వృద్ధులు ఇన్చార్జి ఆకుల సత్యనారాయణ చెప్పగానే జెసిబి ని పంపించడం జరిగింది. మా సమస్య మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నకు తెలియజేయగానే జెసిబికీ చెప్పగానే పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది . మా సమస్య నీ పరిష్కారం చేసిన అన్నకి ప్రత్యేక ధన్యవాదాలు మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు కీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు.

# సంగారెడ్డి నుండి శబరిమలలు కొనసాగుతున్న మహాపాదయాత్ర





**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** ఆధ్యాత్మిక సాధనలో తొలి అడుగు మహోన్నత సంకల్పంతో వేసె అడుగు నవచైతన్యంతో సాగే అడుగు, నవ్యోదయం వైపు సాగే అడుగు, భగవత్ సన్నిధిలో నిలిపే అడుగు, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆశీస్సులతో శ్రీ సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో సంగారెడ్డి నుండి శబరిమల సన్నిధానం వరకు సాగే మహోన్నతమైన అడుగు, అదే సంగారెడ్డి నుండి తిరుపతి, కాణిపాకం అరుణాచలం మీదుగా శబరిమల సన్నిధానం వరకు సాగే మహా పాదయాత్ర,ఇది మనిషిని మహోన్నతుడిగా మార్చే పరీక్ష, ఇది వ్యక్తిని మహా శక్తివంతుడిగా చేసే గొప్ప దీక్ష, ఇది మన సంకల్పానికి శ్రీ రాము గురుస్వామి అడుగులో అడుగు వేస్తూ ఆ శబరీశుని చేరే అద్భుత యాత్ర, ఈ పాదయాత్ర ముమ్మాటికి ఆ స్వామి ఆజ్ఞ లేనిదే మనం ఒక్క అడుగు కూడా వేయలేం ఇది పచ్చి నిజం, ఇది మనిషిని మహర్షిగా మార్చే జీవనయాత్ర, ఇది నీవేంటో నీ కర్తవ్యం ఏంటో తెలియజేసే ఆధ్యాత్మిక పాదయాత్ర, ఇది రాము గురుస్వామి తల్లిదండ్రుల ఆశీర్వాదంతో భార్యా పిల్లల ప్రోత్సాహంతో సంగారెడ్డి గురుస్వాముల ఆశీర్వాదంతో, శబరిమల మహా పాదయాత్ర ఐదుసార్లు వెళ్లాలని మనోసంకల్పంతో నడిపిస్తున్న భక్తి ఉద్యమం, ఈ యాత్ర మన లోని చెడు వ్యసనాలను దూరం చేసి ఆరోగ్యంతో పాటు లోక కళ్యాణం కోసం జరుగుతున్న భక్తి యాత్ర, ఈ యాత్ర ఊహకందని యాత్ర ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1600 కిలోమీటర్లు 50 రోజులు కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఎముకలు కొరికే చలిలో పాదాలకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్షలాది అడుగులతో లక్ష్యాన్ని చేర్చే సంగారెడ్డి శబరిమలై మహాపాదయాత్ర మళ్ళీ మూడవ సారి సరిగ్గా అక్టోబర్ ఆరవ తారీఖున ప్రారంభమై పది రోజులు పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్రం దాటి కర్నూలు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి అడుగు పెట్టింది అకుంటిత దీక్ష పట్టుదలతో 29 మంది స్వాములు కఠిన పరీక్షలను ఎదుర్కొంటూ రోజుకు సుమారు 35 కిలోమీటర్లు ఏకధాటిగా నడుస్తూ1600 కిలోమీటర్లు తిరుపతి కాణిపాకం అరుణాచలం మీదుగా శబరిమలై వైపు దూసుకుపోతున్నారు. ఈ యాత్ర సుమారు 50 రోజులు జరుగుతుందని సాహితీ రాము గురుస్వామి తెలిపారు.








# న్యాయం చేయాలి

- విన్నతి పత్రం సమర్పించిన జహీరాబాద్ మునిసిపాలిటీ ఐడిఎస్ఎంటి కాలనీ వాసులు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** జాహీరాబాద్ పట్టణంలోని ఐడిఎస్ఎంటి కాలనీ 158 సర్వేనెంబర్ లో (10 ఎకరాల విస్తీర్ణంలో) తమ ప్లాట్లను , ఇండ్లను పది రోజుల నుండి ప్రైవేట్ వ్యక్తులు బుల్డోజర్ల సహాయంతో ధ్వంసం చేస్తూ చెదను చేస్తున్నారని, చుట్టూ కంచెను ఏర్పాటు చేస్తున్నారని ఐడిఎస్ఎంటి కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. 1989 సంవత్సరంలో జహీరాబాద్ మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన లేఔట్ లో తాము ప్రభుత్వానికి నిర్దేశించినా రుసుమును చెల్లించి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నామని గత 25 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం వారు అట్టి స్థలంలో రోడ్లను మురికి కాలువలను, విద్యుత్ స్తంభాలను, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇట్టి స్థలంలో ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి సదరు భూమి మాభూమి అని రోడ్లను మురికి కాలువలను మంచినీటి పైప్లైన్లను బుల్డోజర్లతో తో ధ్వంసం చేస్తున్నారని అన్నారు. పైసా పైసా కూడగట్టుకుని ఇట్టి ప్లాట్లను కొనుక్కున్నామని, ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి ఇది మా స్థలం అని అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. స్థానిక అధికారులకు ఎన్నిసార్లు ఇట్టి విషయమై మొరపెట్టుకున్న ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, స్పందించడం లేదని కలెక్టర్ కార్యాలయానికి వచ్చామని తమ ప్లాట్లను ఇండ్లను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వెంటనే ప్రభుత్వ యంత్రాంగం సమస్యను పరిష్కరించాలని లేనియెడల బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని నిరసన వ్యక్తం చేసి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, నాయకులు వెంకటేశం గుప్తా, నరసింహారెడ్డి, వెంకట్ సాగర్ బాధితులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




- జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్
- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపైన అవగాహన

**పటాన్ చెరు, అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట, హైదరాబాద్ జాతీయ సేవా పథకం చైర్మన్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.పద్మావతి, యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ.నరసింహులు, యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధుకర్ రావుల ఆధ్వర్యంలో ఆరవ రోజు మంగళవారం ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరము సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఐనోల్, పెద్ద కంజర్ల గ్రామాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీధి వీధినా తిరుగుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ పోస్టర్లను అతికించారు. జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో జ్ఞాన సమపార్థనకు ఎక్కువ సమయం కేటాయించాలని, క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు సమాజ విలువల పట్ల అంకితభావంతో ఉండాలని సూచించారు. కళింగ కృష్ణ కుమార్ ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చినందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో శాస్త్రీయ నృత్యం, జానపద సామాజిక అంశాలపైన నాటకాలను ప్రదర్శించి ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు బాగు చేయండి



**పటాన్ చెరు అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణంలో శాంతినగర్, శ్రీనగర్ కాలనీ లలో సిసి రోడ్ల నిర్మాణం పునర్నిర్మానం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం పటాన్ చెరు జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయం ఈ ఈ కి మెమో రాండం ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు మాట్లాడుతూ...పటాన్ చెరువు పట్టణంలో డ్రైనేజీల పేరుతో తవ్వి ఐదు నెలలు గడుస్తున్నా సీసీ రోడ్ల పునర్నిర్మానం చేయలేదన్నారు. శాంతినగర్, శ్రీ నగర్ కాలనీ లలో డ్రైనేజీ కోసం తవ్విన సిసి రోడ్లను ప్రస్తుతం బాగు చేయక పోవడంతో డ్రైనేజీ నీరంతా పొంగి పొర్లు తుందని అన్నారు. వెంటనే సిసి రోడ్లు పునర్ నిర్మాణం చేయాలని అన్నారు. పట్టణంలోని ఎంజీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారి పోయిందని అన్నారు. సాకి చెరువు ఎఫ్టిఎల్ పూర్తిగా రోజు రోజుకు కబ్జాలకు గురవుతున్నదని, కబ్జాల కు గురవుతున్న భూమిని స్వాధీనం చేసుకొని పట్టణ ప్రజల అవసరాల కోసం పార్కును నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని, కుక్కల నుంచి ప్రజలు అనేక ఇబ్బందిలు ఎదుర్కొంటున్నారని అన్నారు. పటాన్ చెరు పట్టణంలో లక్షలాది రూపాయల ఆస్తి పన్నును ప్రతి సంవత్సరం ప్రజల నుండి వసూలు చేస్తూ, మౌలిక సదుపాయాలను కల్పించే బాధ్యత సంబంధిత అధికారులు మరిచి పోతున్నారని ఆయన ఆరోపించారు. పట్టణంలో పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎండీ వాజిద్ అలీ, చంద్ర కిరణ్ సింగ్, నారాయణ, నర్సింగ్ రావు, మల్లికార్జున్, సురేందర్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఉమా హారతి



**నారాయణఖేడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను రాత్రి భోజన సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఎన్, ఉమా హారతి వార్డెన్ బాలమణి నీ హాస్టల్ లో వసతుల గురించి అవసరమగు వివరములు అడిగి తెలుసుకున్నారు.

# తాగునీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు



**నారాయణఖేడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** పట్టణంలోని 8వ వారులో గత 15 రోజులుగా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో తాగునీరు లేక మహిళలు, వృద్ధులు, చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు అధికారులను కోరారు. స్థానికులు కూడా తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, బుధవారం 8 గంటల వరకు నీటి సరఫరా జరుగుతోందని హామీఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు, తుకారం రాజు, భీమ్ ఆర్మీ అధ్యక్షుడు అనుముల తుకారం పాల్గొన్నారు.

# సరిపడా మిషన్ భగీరథ తాగునీరు అందించాలి



**నారాయణఖేడ్ అక్టోబర్ 14 (సిరి న్యూస్) :** ఖేడ్ పట్టణంలో వర్షాకాలంలో కూడా తీవ్ర మంచినీటి సమస్య ఉందని ఇలాంటి సమస్యను గతంలో ఎన్నడు చూడలేదని వర్షాకాలంలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం వలన ట్యాంకర్లతో మంచినీటి సరఫరా తీవ్ర కొరతకు అద్దం పడుతుందని ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు సరిపడా మంచినీళ్లు అందించాలని మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గతంలో సబ్ కలెక్టర్ కు కూడా సమస్యను వివరించడం జరిగిందనీ ఖేడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాధలుగా నాగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

